
# కాటేసిన భయం



కడుపునిండా తిని కదలకుండా పడుకున్న నరసింహానికి విపరీతమైన ఆలోచనలు తట్టాయి. మెల్లిగా మత్తుగా త్రాగి వదుల్తున్న చుట్టపొగలో రకరకాల వ్యాపారాలూ, వింత వింత ప్రపంచమంతా కనిపించాయి. నోటి నుండి వదుల్తున్న పొగ గబగబా వెళ్ళి గాలిలో కలిసిపోయినట్లు మానవ జీవితం కూడా అలాంటిదే గదా అనిపించింది. పొగను విడుస్తున్న వ్యక్తిని బట్టి గమనంలో హెచ్చుతగ్గులు తప్ప చివరకు అంతా గాలిలో కలిసేదే. ఇలాంటి తాత్కాలిక వేదాంతానికి అరగంట ఆగి శివక్యాయు కాటాకు వెళ్ళాలన్న ఆలోచన బ్రేక్ వేసింది. ప్రతి జీవీ తన జానెడు పొట్ట నింపుకోవడం కోసం ఏదో ఒక లౌకిక మార్గాన్ని అనుసరిస్తున్నప్పుడు, తను చేసే పనికై తనలో తాను ఆత్మ పరిశోధన చేసుకోవలసిన అగత్యం లేదని స్పష్టంగా నొక్కి చెప్పింది అతని మనస్సు. మరుక్షణంలో తనలో మాట్లాడుతున్న వాడిని మరపించి, రావలసిన లాభాల అంచనాలలో పడ్డాడు నరసింహం.

సాఫీగా వెడుతున్న తన జీవితంలో ఈ మధ్య ఇలాంటి ఆలోచనలకు తావెందుకు కలుగుతున్నదో అతనికి బోధపడలేదు. అర్ధాకలితో ఉద్యోగం వెలిగించేవాడు యాభైరూపాయల లంచానికి చేయి చాస్తాడు. అంధకారంలో ఉన్నవాడు వెలుగు చూడగానే పరుగెత్తుకు వస్తాడు - అది నిప్పైనా అవసరాలు, పరిస్థితుల ఒత్తిడి - మానవుడినలా కౌగిట చేర్చి లోబరచుకుంటాయి. కానీ మరి తను? ఇప్పటికే కొన్ని లక్షలు సంపాదించాడు. ఇంకా సంపాదిస్తాడు. ఎవరికోసం? దేనికోసం? నిజానికి తన జీవితం హాయిగా గడపాలన్నా, తన ఒక్కగాను ఒక్క కొడుక్కు ఆర్థిక స్థోమత కలిగించాలన్నా లక్షరూపాయలు చాలు.

నరసింహం ఆలోచన తెగకముందే బయట ఎవరో తలుపు తట్టారు. ఒకటి, రెండుమార్లు ఆలోచనల్లో వుండి సరిగ్గా వినలేదు. ఆలోచనలు ఒక్కమారు ఉన్నతస్థాయికి పోవడం, మరుక్షణంలో చప్పున జారిపోవడం అతని పరిపాటే. ఈ మధ్య చేస్తున్న వ్యాపారానికి గుండెను రాయి చేసుకోబట్టి ఒక రకంగా సరిపోయింది. మనస్సును వంచన చేసుకున్నా 'లోపలివాడు' అడిగే నిశిత ప్రశ్నలకు బదులు

చెప్పుకోలేని నరసింహంలో ఈమధ్య తొట్రుపాటు, పరధ్యానం పెరిగిపోయాయి.

మళ్ళీ తలుపు తట్టిన శబ్దమైంది.

తలుపు దగ్గరగా వెళ్ళి దృఢస్వరంతో 'ఎవరూ' అని వణుకుతున్న చేతులతో తలుపు తెరిచాడు.

తన ఎదుట సర్కిల్ ఇన్‌స్పెక్టరు, నలుగురు పోలీసులతో ప్రత్యక్షం కావడం, "ఒక్కమారు మీతో మాట్లాడాలి" అన్నమాట చెవుల్లో పడడం క్షణాల్లో జరిగాయి. నరసింహం కంపించిపోయాడు. తనలో కలిగిన అలజడి అవతలి మనిషికి కనిపించకుండా చేయడానికి ప్రయత్నించాడు. కానీ ఆవలిస్తే పేగులు లెక్కపెట్టగల పోలీసు అధికారి



## ఏడిపించే సరదా

*"ఈశాడియోల్ అల్లరి పిల్లగాని పోకిరిపిల్ల కాదు. చాలా సున్నితమైంది. తన మనసుకి నచ్చని పనులు ఏం చేసినా ఇట్టే ఏడ్చేస్తుంది. అందుకే అప్పుడప్పుడూ ఫోన్లో సరదాగా ఏడిపిస్తూ వుంటాను" అంటున్నాడు అఫ్తాబ్.*

*(ముందు ముందు నువ్వే ఏడుస్తావని తెలుసుకో!)*

సాభిప్రాయంగా చూసి అన్నాడు.

"మీ ఇల్లు సెర్చ్ చేయాలి, మీరు బ్లాక్ మార్కెట్ చేస్తున్నట్టు తెలియవచ్చింది".

"కొత్తగా మాట్లాడుతున్నారే".

సర్కిలుకు చుర్రుమన్నది. అధికారరీత్యా సోదా చేయడానికి వచ్చిన తను నరసింహాన్నుంచి అలాంటి ప్రశ్న ఎదురు చూడలేదు. మారు మాట్లాడకుండా జేబులోని సెర్చ్ వారంటు తీసి చూపి పోలీసులకు సౌంజ్ఞ చేశాడు. నరసింహం స్తంభించిపోయాడు.

పడమటి గది దగ్గర నిలుచుని తాళాలు కోసం ఎదురుచూస్తున్న సర్కిలుకు దగ్గరగా వెళ్ళి చెవిలో చెవి పెట్టి మాట్లాడినంత మెల్లిగా అన్నాడు నరసింహం.

"మీతో కొంచెం మాట్లాడాలి!"

మాట్లాడవలసిన విషయమేమిటో క్షణంలో అర్థం చేసుకున్న సర్కిలు చిరునవ్వు నవ్వాడు.

"ఈ స్థితిలో మనిద్దరం రహస్యంగా మాట్లాడుకోదగింది 'లంచం' విషయమే. అది తప్ప మరే విషయమైనా తీరిగ్గా మాట్లాడుకుందాము. తాళాలు ఇవ్వండి" అన్నాడు.

నరసింహంలోని ఆలోచనలకు సంకెళ్ళు పడ్డాయి. ఇహ ఏమాత్రం ఆలోచించలేని మనస్సు ఎదురు తిరిగింది. మారు మాట్లాడకుండా చెమట తుడుచుకుంటూ తాళాలు తీసి ఇచ్చాడు.

పోలీసులు నరసింహానికి ఆ వీధిలో ఉన్న మూడు ఇళ్ళనూ, ఒకే సమయంలో సోదా చేశారు. నరసింహం అద్దెకు ఇచ్చిన మూడో ఇంట్లో ఒక పెద్ద గదిలో ప్రభుత్వం బీద ప్రజలకోసం సరఫరా చేసిన బియ్యం మూటలు దొరికాయి.

సర్కిలు నరసింహాన్ని చూసి అడిగాడు.

"ఈ బియ్యం మూటలు నీవే కదా?"

"ఆ గది నా పాత గుమాస్తా రంగనాథానికి అద్దెకిచ్చాను. అతను గది బాడుగకు తీసుకుని చేస్తున్న పని మీరు తలుపు తెరిచాక తెలిసింది."

సర్కిలు తల ఆడించి, నరసింహం దగ్గర స్టేటుమెంటు తీసుకుని రంగనాథాన్ని స్టేషనుకు పిలిపిస్తానంటూ వెళ్ళిపోయాడు.

ఆ సమయస్ఫూర్తి తనకెలా సహాయపడిందో పదే పదే ఆలోచించుకున్న నరసింహం తనను విలువ కట్టుకున్నాడు. ఇహ భయం లేదు. తన ఎత్తు చాలా వరకు పారింది. కానీ సర్కిలు ఎలాగో రంగనాథాన్ని పిలిపించి యదార్థం తెలుసుకుంటాడు. కనుక తనే ముందు కలుసుకుని సరుకంతా తనదేనని రంగనాథాన్ని ఒప్పించాలి. గుమాస్తా నమ్మకస్థుడు, తన శ్రేయస్సు కోరేవాడే. ఐతే నేరాన్ని అంగీకరించి సంకెళ్ళు వేసుకోడానికి, బందీగా ఉండడానికి అంగీకరిస్తాడా? రంగనాథం స్వామిభక్తి కోసం వ్యక్తిత్వాన్ని చంపుకుంటాడనుకోవడం, కూలికి విషం త్రాగుతాడనుకోవడం నమ్మశక్యం కాని విషయమే. కానీ తనకు రాబోయే నికృష్ట జీవితాన్ని తలచుకుని భయభ్రాంతుడైన నరసింహం ఎలాగైనా రంగనాథాన్ని ఒప్పించాలని నిశ్చయించుకున్నాడు.

మెల్లిగా నడుస్తూ వెళ్ళి తలుపుతట్టి రంగనాథాన్ని పిలిచాడు. తలుపుతెరిచి తలవని తలంపుగా వచ్చిన నరసింహాన్ని చూసి రంగనాథం విస్తుపోయాడు. "మీరా... ఇంత రాత్రప్పుడు ఇలా వచ్చారేం?" అంటూ మంచం చూపి కూర్చోమన్నాడు. నరసింహానికి ఓర్పు లేదు. భయంతో, ఆవేశంలో సతమతమైపోతున్నాడు. క్లుప్తంగా జరిగిన విషయం చెప్పి, తన ఒకనాటి గుమాస్తా రంగనాథం చేతులు పట్టుకున్నాడు.

"ఇవి కాళ్ళనుకో రంగనాథం. మీ తాతల కాలం నుంచీ మీరు మా దగ్గరే పనిచేస్తున్నారు. ప్రాణం పోకుండా నా మానానికి ముప్పు వచ్చింది. ఈ ఆపదలో నీవు ఆదుకోకపోతే, ప్రాణాలు తీసుకుని మానాన్ని కాపాడుకుంటాను" నరసింహం ముఖం కందిపోయింది. ఆశ, అపాయాల మధ్య అతని మనస్సు వూగిసలాడింది. ముఖం తేలవేసి, రంగనాథం సమాధానం కోసం ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు ఆగిపోయినట్లు స్థబ్దుడై చూశాడు నరసింహం.

రంగనాథానికి ఎంత ఆలోచించినా నరసింహానికి చెప్పాల్సిన సమాధానం మాత్రం దొరకలేదు. నిజానికి తను కృతజ్ఞత చూపవలసిన వ్యక్తి అతను. తరతరాలుగా తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచింది నరసింహం వంశం. తను వారికి ఆపద వచ్చినప్పుడు బాకీ తీర్చుకోవలసినవాడే. కానీ తనకు మాలిన ధర్మమా? ఈ సమస్యే రంగనాథాన్ని కదిలించింది. తనుగాని నరసింహం నేరాన్ని తన మీద వేసుకుంటే ఏ సంవత్సరమో కటకటాల వెనుక కాలం గడపడమే ఫలితం. తను అందుకు సిద్ధపడ్డా, తన భార్యాబిడ్డలూ? ఇప్పటికే నిరుద్యోగం వల్ల నికృష్ట పరిస్థితుల్లో ఉన్న తన స్థితిని తానెలా మరచిపోవడం?...కానీ ఒక్కమారుగా 'నావల్లకాదు' అని బదులు చెప్పలేని బలహీనత ఎందుచేతో రంగనాథంలో ఆవరించింది.

అంతటి విషమస్థితిలో కూడా నరసింహం రంగనాథం ఆలోచనలు అతని ముఖంలోనే చదవగలిగాడు. నరసింహం అందుకున్నాడు, "ఆ విషయంలో నీకేమీ ఆలోచనలు వద్దు రంగనాథం. నీ కుటుంబాన్ని పోషించడానికి వాళ్ళ అవసరాలు ఆదుకోడానికి ఎంత డబ్బైనా కుమ్మరిస్తాను. ఈ ఒక్క పని చేస్తే కలకాలం నిన్ను దేవుడిలా తలచుకుంటాను?

రంగనాథం ఎందుకో మెల్లిగా నవ్వి జరిగి కూర్చున్నాడు. ఈమారు నరసింహానికి భయం వేసింది. తన ఆత్రుతతో కూడిన చూపులకు రంగనాథం తల అంగీకార సూచనగా ఊగింది, "సరే" అలానే కానివ్వండి. నాకుటుంబాన్ని నీ చేతుల్లో పెట్టి యీ నేరాన్ని అంగీకరిస్తాను." రంగనాథం తొణకలేదు. నరసింహం సంతోషంతో

ఒణికిపోయాడు. రంగనాథాన్ని ఆప్యాయంగా కౌగిలించుకుని అభినందించి వెళ్ళిపోయాడు.

* * *

గుమస్తా జైలుకు వెళ్ళిన మరుసటిరోజు నరసింహం అతని ఇంటి ముఖంగా వెళ్ళాడు. గడపదాటి లోనికి వెళ్ళుతూ కళ్ళ వెంట నీళ్ళు కారినట్లు తుడుచుకున్నాడు. పసిపిల్లకు పాలు కుడుపుతోంది సుశీల. నరసింహం వరండాలోకి వచ్చి కుర్చీలో నిస్సారంగా చతికిలపడ్డాడు. సుశీల గమనించి పాపను పడుకోబెట్టి, పొంగి పొరలే దుఃఖాన్ని ఆపుకుని లేచి నిలుచుంది. రంగనాథానికి ఎన్నో ఆశలు చూపిన నరసింహం, ఆ ఇల్లాలుకు ఇంతవరకూ ఏవిధంగానూ సహాయపడలేదు.

నరసింహం సుశీల కళ్ళలోకి వెర్రిగా చూసి పిచ్చి ప్రశ్న వేశాడు, "డబ్బు కావాలా?" సుశీలలో రోషం, అసహ్యం పెల్లుబికాయి. తను ఆడది, నోరు తెరిచి మాట్లాడలేదు. కళ్ళతోనే సమాధానం చెప్పింది. కానీ దురహంకారంతో కళ్ళు మూసుకుపోయిన నరసింహానికది అర్థం కాలేదు.

అతను చుట్ట తీసి నుసి రాల్చాడు. "డబ్బుకేం - కావలిస్తే సాయంత్రం పంపుతానులే?" ఆమె నిశ్శబ్దంగా నేలవంక చూస్తూ నిలుచుంది.

ముఖంలో పాపం తొణికిసలాడుతుండగా, కళ్ళలో ఆవేశం పొంగుతుండగా నరసింహం పిలిచాడు.

"సుశీలా!"

ఆవిడ తల పైకెత్తి పాప పంకిలమైన అతని ముఖంలోకి తీవ్రంగా చూసి తలదించుకుంది. చింతాక్రాంతమైన ఆవిడ మనస్సుకు సాక్ష్యంగా భూదేవి అశ్రువులను అందుకుంది.

అతను తన దృష్టిని మరల్చకుండా దరిద్రంతో మెరిసే ఆమె కళ్ళలోకి చూస్తూనే ఉన్నాడు. అతని దృష్టి భాతృత్వాన్ని, మాతృత్వాన్ని అధిగమించింది. ఆకలి, ఆశ, తీరని కాంక్షతో అతని కళ్ళు దేనికొరకో వెతుకుతున్నాయి. మీసం మెలివేసి మెల్లగా నవ్వి లేచి నిలుచున్నాడు. సుశీల భయంతో కంపించిపోయింది. అతను అలానే చూస్తూ ముందుకు అడుగులు వేస్తున్నాడు. ఆమె సిగ్గుతో, అభిమానంతో కాలిపోయింది.

"ఆగండి..... మీరు సహాయం చేయదలిస్తే ఒంటరి ఆడదాని గడప త్రొక్కకుండానే" మార్దవంగా గర్జించింది. నరసింహం అభిమానం దెబ్బతిన్నది. ముఖం త్రిప్పుకుని తోక తొక్కిన త్రాచులా వడి వడిగా వెళ్ళిపోయాడు.

భర్త చేసిన త్యాగానికి ప్రతిఫలంగా నరసింహం తమకు అన్ని విధాలా సహాయపడతాడనుకుంది తను. నికృష్ట జీవితంలో ఉన్న తమకు కనీస అవసరాలైనా తీర్చి సహాయపడతాడనుకుంది. అందుకు బదులు అతనిలో ఉరకలు వేసిన వింత ప్రకృతి, దురాశ సుశీలలోని ద్వేషాన్ని రెచ్చగొట్టింది.

సుశీలకు తన జీవితం మీద ఆశ సన్నగిల్లిపోయింది. వాడి లోతుకుపోయిన కళ్ళలో జీవం తగ్గిపోయింది. ఆత్రంతో ఆశగా చూస్తూ, అమాయకంగా [illegible] చప్పరించే పసికందును చూసి ఓర్పు పెంచుకునేది. కానీ దరిద్రం మునివేళ్ళతో మీటడం ఆపలేదు. ఆ పసికందు కోసమే తను రోజంతా పిండి విసిరి రోజుకో పదిరూపాయలు సంపాదించేది.

ముఖంలో ముఖం పెట్టి పసివాడ్ని చూసుకునేది. ఏమీ తెలియని ఆ పసికూన ఉక్కిరిబిక్కిరై చూసేవాడు. వాడితోడిదే తనకూ లోకం అనుకుని అహోరాత్రులు ఆశలు నింపుకునేది. తుది క్షణాలలోనైనా, భర్తను కలుసుకోగలనని తన నమ్మకం. ఇలా ఆలోచనల్లో పడి అర్ధరాత్రి వరకూ మధనపడేది.

భౌతికంగా శరీరంలో పోలికైనా లేకుండా బయటపడ్డాడు రంగనాథం. అజ్ఞాతంలో కుదించబడ్డ తన జీవితపు చివరి అధ్యాయం ఇనుప కటకటాల వెనుకే ముగుస్తుందనుకున్నాడు. ఇంతటి విపరీతమైన నిరాశను ఎదుర్కొనడానికి కారణం కేవలం జైలులో పడడమే కాదు, అది తాను ఊహించిన పర్యవసానమే!

కానీ తన జైలు జీవితంలో - తనకు దూరపు బంధువు వ్రాసిన ఉత్తరం, విపరీత పరిణామాలకు, గుండెను పిండే బాధకు దారి తీసింది... చింకిరి తలతో పీలికల గుడ్డలతో దైన్యాన్ని వెళ్ళబోస్తూ పెద్దమ్మతో హోరాహోరీగా పోరాడుతున్న తన అర్ధాంగి దృశ్యాన్ని ఆ ఉత్తరం తన ముందుంచింది.

తరాలుగా పెరిగిన సన్నిహితత్వం, తద్వారా పెరిగిన కృతజ్ఞత అభిమానం - ఇవి తన నైతిక జీవితం మీద నిలిపిన బరువును తోసివేయలేక నరసింహం కోరిన అమానుషమైన కోరికను కూడా తను మన్నించాడు. కానీ నరసింహానిది కేవలం స్వార్థదృష్టి. అతని దృష్టిలో మనస్సు, హృదయం, కృతజ్ఞత మొదలైనవి పుస్తకాలలోని అలంకార ప్రయోగాలు. ఆచరణకు పనికిమాలిన ఆదర్శాలు. అందుకే సుశీల అనాధగా మారి అవహేళనకు స్థానమైంది.. ఈ యదార్థ గాథే తన కళ్ళు తెరిపించింది. తాహతుకు మించిన మంచితనంలోని ప్రమాదాన్ని తరచి చూపింది. పాముకు పాలుపోసి పెంచిన ఫలితమేమిటో వివరించింది.

రంగనాథం చితికిన బ్రతుకుతో స్వంత వూరు చేరుకున్నాడు. తప్పటడుగులు వేసుకుంటూ, పిట్టగోడలు కూలిపోయిన తన ఇంటి వంక నడిచాడు. ఇల్లు సమీపించే కొలదీ, జైలులో పడ్డ బాధలకు దూరమైనా, హృదయాన్ని కరిగించే బాధలననుభవిస్తున్న భార్యకూ, ప్రతీకారానికి పూర్తి

## పాయసం పద్యాలు

**కన్య మల్లిక!**

*రాత్రంతా వెన్నెల్లో*
*కరిగి వాడిన మల్లియ*
*రేయి స్మృతుల*
*నిట్టూర్పుల కన్నియ!*

**గుండెతడి!**

*ఈడొచ్చిన కూతురు వధువై*
*జోడీతో కలిసి వెళుతుంటే-*
*తండ్రి ఓ గోదావరి!*
*తల్లి ఓ కావేరి!!*


**అద్దం!**

*ఊహ-*
*మనసును మురిపించే మిఠారి!*
*వాస్తవం-*
*మట్టి కరిపించే కఠారి!*

**పోలిక!**

*పగలూ, రాత్రీ వెరసి*
*ఒక దినం!*
*వెలుతురూ, చీకటీ కలిసి*
*జీవితం!!*

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**



## చక్కని హీరో

*చాలా కాలం తరువాత సినిమా హెల్దీ ట్రాక్‌లో పడిందనిపిస్తోంది. ఆర్యన్ రాజేష్‌కి హీరోక్కావలసిన పర్సనాలిటీ వుంది. ముఖ్యంగా పొడుగరి , సొగసరి, సమ్మోహనమయిన ప్రత్యేకతని సంతరించుకున్న అందం అతనిది. అపుడే హీరో పట్ల అభిమానులూ, ట్రేడ్ వర్గాలూ ఆశలు పెంచుకుంటున్నారు.*

*(ఇవివిలా ఎలా జిమ్మిక్స్ చేస్తాడో మరి)*

# స్నేహ పాత్రుడు వాకాడ అప్పారావుతో కాస్సేపు

'సినిమా' అనేది మూడే అక్షరాలనుకొని 'మూడ్'లో హడావిడిగా సినిమా ప్రారంభించేసి... అంతే హడావిడిగా ముగించేసి రిలీజ్ చేసేసి చేతులు దులుపుకొనే ప్రొడ్యూసర్లు కొందరయితే... 'సినిమా'ని పవిత్రమైన మహాయజ్ఞంలా భావించి... నియమనిష్టలతో... చిత్రానికి శ్రీకారం చుట్టినప్పటినుండీ ప్రింట్లు పంపించేవరకూ... అంకితభావంతో పనిచేసే ప్రొడ్యూసర్లు మరి కొందరు. ఆ కోవకు చెందిన ప్రొడ్యూసరే వాకాడ అప్పారావు.

ఎదిగేకొద్దీ ఒదిగి వుండటం సంస్కారవంతుల లక్షణం. 'ప్రియదత్త' వాకాడ అప్పారావుని కలసినపుడు అదే కనిపించింది.

**"ఒకేసారి రెండు సినిమాలు చేస్తున్నారు. టెన్షనుగా ఫీలవ్వడం లేదా?"**

"మనం చేస్తున్న పనిమీద పూర్తిగా అవగాహన వున్నప్పుడు టెన్షనెందుకు వుంటుంది. హాపీగా వుంటుంది."

**"సూపర్ గుడ్ ఫిలింస్‌లో ఇన్ని వరుస విజయాలు సాధించడానికి గల కారణం? మీ విజయ రహస్యం?"**

"రహస్యాలంటూ ఏవీ లేవు. స్క్రిప్ట్ దశనుంచి సినిమా పబ్లిసిటీ వరకు డెడికేటెడ్‌గా వుండటమే. సినిమాయే నా అధ్యయనం, సినిమాయే నా వ్యాపకం. సినిమా గురించే నా ఆలోచన. సూపర్‌గుడ్ ఫిలింస్ చౌదరిగారి అభిరుచి అటువంటిది. అందుకు నా వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నాను. అంతవరకే!" అన్నారు నవ్వుగా నవ్వుతూ.

**"మీ యూనిట్‌లో స్నేహపూర్వకమయిన వాతావరణం వుంటుంది. ఇంతమందిని కలగలపుకొంటూ... సూపర్‌గుడ్ సంస్థ పేరు సార్థకం చేశారు అదెలా సాధ్యం?"**

"నేను వ్యక్తిగతంగా స్నేహాన్ని గౌరవించే మనిషిని... 'స్నేహమంటే' ఏవిటో తెలిసినవాడ్ని. జీవితంలో కష్టసుఖాలకూ, జయాపజయాలకూ అతీతమైంది స్నేహం. యూనిట్ అందరితో స్నేహంగా వుండటం వలన ఫలితాలు కూడా ఫలప్రదంగా వుంటాయి. వచ్చాయి. సూపర్‌గుడ్ ఫిలింస్ సంస్థ క్రమశిక్షణా, దక్షత గల సంస్థగా ఎదుగుతోంది. ఇలా మీలాంటి వారు కాంప్లిమెంట్స్ చెబుతున్నప్పుడు తృప్తిగా వుంటుంది.

**"ప్రస్తుతం వీస్తోన్న ప్రేమ పవనాల మీద మీ అభిప్రాయం? ఇదే సినిమాకి సక్సెస్‌ఫుల్ ఫార్ముమలా అంటారా?"**

"లేదండీ... సక్సెస్‌ఫుల్ ఫార్ముమలా ఏదయినా



వుంటే అది కోట్లిచ్చి కొనుక్కుంటారు. ఫార్ములాలు అంటూ ఏవీ వుండవు. సినిమా అనేది మాస్ మీడియా... ఎక్కువ మైలేజి వున్న మీడియా సినిమాయే. నాలుగువర్గాల ప్రేక్షకుల్నీ రంజింప చెయ్యాలి. కథమీద కథనం మీద పట్టు సాధించాలి. మనసుని పట్టడమే ఫార్ముమలా. అదే మనం ఫాలో అవ్వాలి. ప్రేక్షకులకి పదికాలాలు గుర్తిండి పోవడమే ఫార్ముమలా. ప్రేక్షకుడే ఏ సినిమాకైనా మహారాజ పోషకుడు!" అన్నారు సవినయంగా

**- సాయిరాం**

---

యోగ్యత పొందిన నరసింహం కుటిల మనసుకు దగ్గరగా వచ్చాడు.

రంగనాథం తలుపుతోసుకుని మరో ప్రపంచంలోకి తొంగి చూసినట్లు, యింటి లోపలకు వెళ్ళాడు. రెండేళ్ళ పిల్లవాడిని పక్కలో పడుకోబెట్టుకుని సుశీల విడిన కప్పులోంచి శూన్యంలోకి చూస్తున్నది. ఒక్క మారుగా సవ్వడిని విని లేచింది. ఆమె ఎండిపోయిన పెదవులమీద వెలసిన మందహాసం రంగనాథానికి కనిపించలేదు. మెల్లిగా సమీపించి మంచం మీద కూచుని, నోరు పెగలక కన్నీరు కారుస్తూ చివరకు పిలిచాడు, "సుశీలా".

ఆమె దిగాలు పడింది. మాట్లాడటానికి ప్రయత్నించిన కంఠం మూగపోయింది. ఏమని చెప్పాలి. ఎలా చెప్పాలి. నిశ్శబ్దంలో కాలం పదినిమిషాలు ముందుకు సాగిపోయింది.

రంగనాథం గొంతు కఠినంగా, కర్కశంగా ఉంది. అతనిప్పుడు మనసు లేని మనిషి. ఎక్కడున్నాడో, ఏమి చేస్తున్నాడో తెలుసుకోలేని స్థితిలో ఉన్నట్లు కనిపించింది. రంగనాధాన్ని ప్రసన్నుడిగా చేయాలని సుశీల ప్రయత్నించింది. అతను చూస్తున్నాడు గానీ వినడం లేదు. సుశీల చెప్పుకుపోయింది. అతను ఆలోచిస్తున్నాడు. రెండు సంవత్సరాల కాలంలో వచ్చిన మార్పు సుశీల ముఖంలో, పిల్లవాడి ముఖంలో చూస్తున్నాడు. తల పంకిస్తున్నాడు.

తల చేతులతో పట్టుకుని రంగనాథం లేచి నిలుచుని వీధి వంక తిరిగి నిలుచున్నాడు. సుశీల పరిస్థితిని అర్థం చేసుకోలేని స్థితిలో చిక్కిపోయింది. భయంతో వణికిపోయింది. రంగనాథం బయలుదేరాడు ఎక్కడికో. సుశీల ఏదో చెప్పబోయింది. వారిస్తున్నది. కానీ రంగనాథం వడివడిగా వెళుతున్నాడు.

"మిమ్మల్నే ఎక్కడికి ఆగండి.." సుశీల బొంగురుపోయిన గొంతుతో అరిచింది. పరుగెత్తింది. రంగనాథం దాటిపోయాడు. ఆమె కేకలు రివ్వున వస్తున్న గాలితో కలిసిపోయాయి.

ఆలోచనలు పెరిగిన కొద్దీ రంగనాథానికి పిచ్చెత్తినట్లైంది. కాళ్ళ వేగాన్ని పెంచి మనోవేగాన్ని తగ్గించాలని పిచ్చి ప్రయత్నం చేశాడు. వడివడిగా నడిచాడు. ఏదో నిర్ణయంతో కృతనిశ్చయుడై మలుపు తిరిగి నరసింహం వీధికి వచ్చాడు.

నరసింహం ఇంటి ముందు గుంపులు, గుంపులు. నరసింహం గుండె ఆగి చనిపోయాడుట. అకస్మాత్తుగా చనిపోవడం వల్ల వీలునామా వ్రాయకపోవటం వల్ల సంతానం లేని నరసింహం ఆస్తిలో ఎక్కువభాగం దాయాదులకు పోతుందట. నరసింహం భార్య తల బాదుకుంటున్నది. రెండు రోజుల ముందు మంచాన పడి మరణించడానికైనా దేవుడు అనుమతించలేదని. ఎవరో ఓ మూల నుంచి సన్నగా అన్నారు, "నరసింహం దురాత్ముడు. రంగనాథం కుటుంబానికి కలిగించిన బాధే భయంగా మారి నరసింహాన్ని కాటేసింది".

రంగనాథం శరీరం చలన రహితమైపోయింది. మనస్సు స్తంభించిపోయింది. కాలాడలేదు. నోరాడలేదు.

దురాశ తీరక తాపత్రయంతో చూస్తున్నట్లు తెరిచిన కళ్ళలోంచి ప్రాణం పోయిన నరసింహం మృతదేహాన్ని చూస్తూ ఉద్రేకంతో నిరాశగా రెండు చేతుల్తో కళ్ళు మూసుకున్నాడు రంగనాథం.

జీవితంలోని సంఘటనలకు అర్థం ఏమిటో, జీవిత పరమార్థాన్ని తెలుసుకోవడానికి మానవుడు ఏ కోణాల్లో చూడాలో - అన్నది తీరని ప్రశ్నగా మిగిలిపోయింది, రంగనాథానికి.